తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రఘ్జం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

1 ఆగష్టు 2025

సంపుటి : 349

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# స్పీకర్ కు డెడ్ లైన్!

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం


- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు



**న్యూఢిల్లీ,**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.

-మిగతా 2 లో



### ఆ రెండు దేశాలవి

## డెడ్ ఎకానమీలు

- భారత్, రష్యాలపై నోరు పారేసుకున్న ట్రంప్

**వాషింగ్టన్**

భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు మృత ఆర్థిక వ్యవస్థలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన సొంత సామాజిక మాధ్యమ సంస్థ అయిన 'ట్రూత్' వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన పోస్టు చేశారు. 'రష్యాతో భారత్ ఏం చేసినా మాకు అనవసరం. ఆ రెండు దేశాలు కలిసి వాటి మృత ఆర్థిక వ్యవస్థలను ముందుకు తీసుకెళ్ళగలవు. అంతే' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్‌తో మా వ్యాణిజ్యం చాలా తక్కువ. అయినా వారి టారిఫ్‌లు చాలా ఎక్కువ. ప్రపంచంలోనే అత్యధికం' అని ట్రంప్ తెలిపారు. తన మాటలను పట్టించుకోవాలంటూ

-మిగతా 2లో

### ప్రజలకు చేరువయ్యేందుకే

# పాదయాత్ర

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాడుతాం

- 6న ఢిల్లీలో ధర్నా
- మీ నమ్మకాన్ని కాపాడుకుంటాం.. అన్నీ హామీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్
- వికారాబాద్ జిల్లా పరిగిలో జనహిత పాదయాత్ర ప్రారంభం
- పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, సురేఖ



**పరిగి,**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఈ నెల 6వ తేదీన ఢిల్లీలో ధర్నా చేపడుతామని, ఈ పోరాటంలో ప్రజలందరూ తమ వెంట ఉండాలని, ఎప్పుడైతే పోరాటం ప్రజా ఆందోళనగా మారుతుందో అప్పుడు విజయం సాధిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకే తాము పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. 'జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్' కార్యక్రమంలో 'జనహిత' పాదయాత్రను వికారాబాద్ జిల్లా పరిగి మండలం

-మిగతా 2 లో



## సర్కారుకు కాళేశ్వరం నివేదిక

- రెండు సీల్డ్ కవర్లల్లో ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జాకు చైర్మెన్ ఘోష్ అందజేత
- లాకర్‌లో భద్రపరిచిన అధికారులు
- సంచలన విషయాలు వెలుగులోకి ?

**హైదరాబాద్**

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. ఈమేరకు చైర్మెన్ పీసీ ఘోష్ గురువారం 650 పేజీలతో కూడిన తుది నివేదికను రెండు సీల్డ్ కవర్లల్లో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో అందజేశారు. రాహుల్‌బొజ్జా వెంటనే ప్రభుత్వ

-మిగతా 32 లో



## బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం తీర్పు
- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ

**మర్కుక్**

బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో పార్టీ ముఖ్యనేతలు హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి తో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన ప్రధానంగా చర్చించినట్టు తెలు స్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో తుది తీర్పు వెలువడిన నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత

-మిగతా 2 లో



## భారత ఆర్థిక వ్యవస్థ స్వరనాశనం

- కేంద్రంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు.

-మిగతా 2 లో

## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



**హైదరాబాద్,**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్

-మిగతా 2 లో



### స్పీకర్ అనర్హత


## వేటు వేయాలి

- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే
- రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- స్పీకర్ అనర్హత వేటు వేయాలి

**హైదరాబాద్**

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోర్టులను తప్పుదోవ పట్టించాలన్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొని అంతిమంగా సత్యమే గెలిచిందన్నారు. గౌరవప్రద స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ తన నిజాయితీ, నిబద్ధతను నిరూపించుకోవాలని సూచించారు.

-మిగతా 2 లో



## రష్యాలో మరోసారి భారీ భూకంపం

- భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదు

**న్యూఢిల్లీ**

రష్యా లో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కురిల్ ఐలాండ్ లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. నిన్న కమ్‌చట్కా ద్వీపకల్పంలో ( భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే.

-మిగతా 2 లో

# బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

(మొదటి తరువాయి)



సంతరించుకుంది. అంతేకాక, గురువారం నాటితో పి.జస్టిస్ చంద్రఘోష్ కాళేశ్వరం కమిషన్ గడువు ముగిసి.. ప్రభుత్వానికి రిపోర్టు అందించ డంతో వారి సమావేశంలో దీనిపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం. మేడిగడ్డతో పాటు ఇతర ప్రాజెక్టుల్లో లోపాలకు తామే కారణమని కాళేశ్వరం కమిషన్ నివేదిక ఇస్తే.. ప్రభు త్వంపై ఎలా కౌంటర్ అటాక్ చేయాలనే దానిపై సమాలో చనలు చేసినట్టు తెలు స్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పార్టీ సన్నద్ధత, అభ్యర్థి ఎంపికపై హరీశ రావు, జగదీశ్ రెడ్డి, కేటీఆర్ తమ అభిప్రాయాలను కేసీఆర్‌తో పంచుకున్నట్టు తెలుస్తోంది. చివరగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులను యాక్టివ్ చేయడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కూడా చర్చించినట్టు సమాచారం.

# భారత ఆర్థిక వ్యవస్థ స్వరనాశనం

(మొదటి తరువాయి)



అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

(మొదటి తరువాయి)



సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

# రష్యాలో మరోసారి భారీ భూకంపం

(మొదటి తరువాయి)

అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి సనామీ హెచ్చరికలూ జారీ కాలేదు.రష్యాలోని కమ్‌చట్కా ద్వీపకల్పం లో బుధవారం ఉదయం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే 4.4 అంతకంటే ఎక్కువ తీవ్రతతో 125 సార్లు భూమి కంపించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. వాటిలో మూడు 6.0 తీవ్రతకంటే ఎక్కువగా నమోదైనట్లు పేర్కొంది. రష్యాలో ఇంత తీవ్రతతో భూకంపం రావడం ఇదే మొదటిసారి.భూకంపం కారణంగా వచ్చిన సునామీ ప్రభావంతో కామ్‌చట్కా ఉపఖండంలోని నౌకాశ్రయాలతోపాటు జపాన్ తీరం, అమెరికాలోని హవాయి రాష్ట్ర తీరప్రాంతాలు సముద్రపు నీటిలో మునిగిపోయాయి. మూడు మీటర్ల కన్నా ఎత్తయిన అలలు వరుసగా దాడి చేశాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీర ప్రాంత ప్రజలు ఎత్తయిన ప్రదేశాలవైపు పరుగులు తీయడంతో అనేక దేశాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. భూకంపం, సునామీ కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్టు ఎటువంటి సమాచారం వెలువడలేదు.

# స్పీకర్ కు డెడ్ లైన్!

(మొదటి తరువాయి)

కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్ని లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

# సర్కారుకు కాళేశ్వరం నివేదిక

(మొదటి తరువాయి)

ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావుకు ఇచ్చారు. ఈ నివేదికను సీఎస్ కార్యాలయంలోని లాకర్‌లో భద్రపరిచినట్టు తెలిసింది. ఇదిలావుండగా గత బీఆర్ఎస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగతా బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు తలెత్తడంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్టు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయవిచారణ చేయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి అయిన పీసీ ఘోష్‌ను నియమించారు. ఆయన 2019 నుంచి 2022 వరకు భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా పనిచేసిన విషయం విదితమే. గత 2024, మార్చి 14న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య న్యాయ విచారణ కమిషన్ దాదాపు 15 నెలలపాటు 115 మందిని విచారించింది. ఈ బ్యారేజీలకు సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్, విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. ఇందులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కూడా కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేసింది. అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. అఫిడవిట్లు, వాంగ్మూలాలను విశ్లేషించి తుది నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి కమిషన్ సమర్పించింది. కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే విషయమై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ నివేదిక నేపథ్యంలో రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్ర

(మొదటి తరువాయి)

రాఘవపూర్‌లో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. రాఘవపూర్ నుంచి పరిగి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ప్రేమతో, కష్టపడి పాదయాత్రకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్ర అనే ఆచారం చాలా పురాతనమైనదని, దేశంలోని మసీదులు, దేవాలయాలు వంటి పవిత్ర స్థలాలకు వెళ్ళినప్పుడు నడుచుకుంటూ వెళ్తామని అన్నారు. 3,500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ తమకు కొత్త దారి చూపించారని తెలిపారు. ఆయన చూపించిన దారిలో తామూ నడుచుకుంటూ ప్రజల మధ్యకు వచ్చామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన తెలంగాణను మోడల్‌గా చెప్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు కొనసాగుతామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి గ్రామస్థాయిలో కూడా పార్టీ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పాదయాత్ర అనేది కాంగ్రెస్ పార్టీలో నరానరాల జీర్ణించుకుపోయిన అంశమని అన్నారు. పాదయాత్ర ద్వారానే దేశాన్ని చూడగలిగామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఉద్యమాలు, ఎన్నో యాత్రలు చేశారని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు ఇచ్చినందుకు ప్రజలు పార్టీని నమ్మారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల కాలంలో ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. బీజేపీ మెడలు వంచి బీసీ రిజర్వేషన్స్ తెచ్చుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. నిజాం ప్రభువు వదిలేసిన లక్షల కోట్ల భూములను కేసీఆర్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ యాత్ర నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# స్పీకర్ అనర్హత వేటు వేయాలి

(మొదటి తరువాయి)



పార్టీ మారితే అనర్హత వర్తించాలని పాంచ్ న్యారు సూత్రాన్ని వల్లె వేస్తున్న రాహుల్ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించాలన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రానికో నీతి సూత్రం కాంగ్రెస్ భవిష్యత్ రాజకీయాలకు సరికాదనీ, ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని భావిస్తున్నామని చెప్పారు. ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# ఆ రెండు దేశాలవి డెడ్ ఎకామీలు

(మొదటి తరువాయి)

రష్యా మాజీ అధ్యక్షులు దిమిత్రి మెద్వదెవ్‌ను కూడా ఆయన హెచ్చరించారు. మెద్వదెవ్ చాలా ప్రమాదకరమైన ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. గత జులై 28న మెద్వెదెవ్ పెట్టిన పోస్టుకు వ్యంగ్యంగా ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. '50 రోజులా లేదా పది రోజులా అంటూ ..ట్రంప్, రష్యాతో ఆటలాడుతున్నారు. ఆయన రెండు విషయాలు గుర్తించుకోవాలి. ఒకటి రష్యా ఇజ్రాయిల్ కాదు..ఇరాన్ కూడా కాదు. .ప్రతి కొత్త అల్టిమేటమ్ కూడా ఒక బెదిరింపే, యుద్ధం దిశగా ఒక అడుగే, అదీ రష్యా, ఉక్రెయిన్ మధ్య కాదు, ఆయన సొంత దేశంతో, అలాంటి పనికి దిగొద్దు' అంటూ మెద్వెదెవ్ నాటి పోస్టులో ట్రంప్‌ను హెచ్చరించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దేశ ఆర్థిక వ్యవస్థ కునారిల్లిపోతున్న సంగతి ప్రపంచమంతటికీ తెలుసు కానీ..బిజెపి నేతలకు ముఖ్యంగా ప్రధాని మోడీకి, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు మాత్రం తెలియడం లేదని ప్రతిపక్షాల నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా కనువిప్పు కలిగి అదానీ, అంబానీలకు సహజ సంపదను, ప్రభుత్వ రంగాలను దోచిపెట్టే విధానాలకు స్వస్తి పలికి యువతకు ఉపాధి కల్పించడంపైనా, గ్రామీణ ప్రజలను ఆదుకోవడం పైనా దృష్టి సారించాలని హితవు పలికారు.

# పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం








**-దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలవద్దే కేంద్రీకృతం**
**-యుద్ధోన్మాదులు, మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం**
**-ఆపరేషన్ కగార్ పై న్యాయ విచారణ జరిపించాలి**
**-సిపిఐ జిల్లా మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి**

**వరంగల్ ప్రతినిధి,జులై 31,తరంగాలు:**
పెట్టబడి దారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని, యుద్ధోన్మాదులు,మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరమని, కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా సిపిఐ మహాసభల రెండవ రోజు ఖిలా వరంగల్ మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తలసరి ఆదాయం రెట్టింపు అయితే ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు పెరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదని, రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని చెప్పారు. మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజా ప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని,ఈ సందర్భంగా వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలి**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసి మను వాదాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యేనే ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.


**వరంగల్ ను రెండో రాజధానిగా అసెంబ్లీలో ప్రకటించాలి**


హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు ఎగురవేశారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా దండు లక్ష్మణ్, గుండె బద్రి, అక్కెపల్లి రమేష్, ల్యాదల్ల శరత్, తోట చంద్రకళ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు బి. విజయ సారథి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు టి. వెంకట్రాములు, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, అదరి శ్రీనివాస్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనాస ప్రసాద్, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, సంగి ఎలేందర్, గుండె బద్రి, ఆరెల్లి రవి, కందిక చెన్నకేశవులు, జి. మునీశ్వర్, దామెర క్రిష్ణ, వి. శంకరయ్య, ల్యాదల్ల శరత్, ఎండి. ఖాసీం, కుమారస్వామి, ఎండి. ఖాసీం, రాజు, అక్బర్, పార్థసారథి, యాకయ్య,కడమంచి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు మెడ పై కత్తితో దాడి







**-గాయపరచి పరారైన గుర్తు తెలియని వ్యక్తులు**
**-ఏరియా హాస్పిటల్ కి తరలింపు..**
**-ఉలిక్కి పడుతున్న గ్రామస్తులు..**
**-విచారణ చేపడుతున్న పోలీసులు..**

**మహబూబాబాద్, ప్రతినిధి,కేసముద్రం, జులై 31, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం ఎస్సీ కాలనీకి చెందిన పందుల ఉపేందర్ - శిరీష దంపతుల పెద్ద కుమారుడు మనీష్ కుమార్ (6) అనే బాలుడు పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో బాలుడు లేచి కేకలు వేయడంతో తల్లిదండ్రులు మేల్కొనే సరికి అగంతకులు పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానిక వైద్యుని వద్దకు తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేసిన అనంతరం బాలుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళితే బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం పందుల మునీష్ కుమార్ నారాయణపురం యుపిఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు.తన తండ్రి ఉపేందర్ రోజువారి వృత్తిరీత్యా డ్రైవర్ గా పని చేయుటకు జాతీయ రహదారి నిర్మాణం పనులకు వెళ్లడం జరిగిందని,ముగ్గురు సంతానం చిన్న కుమారుడు నిహాల్ గత ఎనిమిది నెలల క్రితం ఇంటి ఆవరణలో నీటి సంపులో పడి మృతి చెందడం జరిగిందని, ఉండబడిన రేకుల ఇంటికి రెండు దర్వాజలు రోడ్డుకు ఉంటాయి. ఒక దర్వాజకి వెలుపల గొళ్ళెం ఉంది. మరో దానికి గొల్లెం లేదని, గొల్లం లేని మెయిన్ డోర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో తెల్లవారితే (గురువారం) గాయాల పాలైన మునీష్ కుమార్ తో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు మోక్షిత్ కుమార్, నానమ్మ మంగమ్మ ఒకే దగ్గర నిద్రిస్తుండగా ఒక్కసారిగా మునీష్ కుమార్ మేల్కొని రోధిస్తుండడంతో నానమ్మ తండ్రి చూడడంతో బాలుడు స్కూల్ యూనిఫామ్ లో కత్తికాటుతో రక్తస్రావడంతో ఉండడంతో వెంటనే గ్రామంలోని స్థానిక వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అతను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలిపారని , మాకు ఎలాంటి పగలు ప్రతీకారాలు లేవని కావాలని బాలుడిపై దుండగులు దాడి చేశారని పేర్కొన్నారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ట్రైనీ ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల అభివృద్ధేరాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-తాళ్ల పూసపల్లి గ్రామంలో సిసి రోడ్డు ,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం**
**-కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్..**



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై 31, (తరంగాలు)**
గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూకే మురళి నాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ,అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్న,పెటెరి వెంకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, రవి ,నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కాటుతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్, ప్రతినిధి, జులై.31, (తరంగాలు)**
కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మనీష్ కుమార్ అనే 6 ఏండ్ల బాలుడి పై గుర్తు తెలియని దుండగులు దాడి చేయగా చికిత్స నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.అయితే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆసుపత్రికి వెళ్లి ,చికిత్స పొందుతున్న బాలుడి ని పరామర్శించారు.అలాగే బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. గాయపరిచినా వారిని గుర్తించి ,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## పలువురిని పరామర్శించిన పెద్ది





**నర్సంపేట ఆగస్టు 01 తరంగాలు:**
నర్సంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాలలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురుని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం పరామర్శించారు నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలం పదహారు చింతల్ తండా గ్రామానికి చెందిన పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ ను పరామర్శించారు. ధర్మ తండా కు చెందిన పార్టీ కార్యకర్త భూక్య బాలు తల్లి వాలి అనారోగ్యంతో ఇటీవల మరణించగా పెద్ది సుదర్శన్ రెడ్డి వాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాపయ్యపేట గ్రామానికి చెందిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్ సోదరుడు భూక్యా ఈర్య నాయక్ మరణించగా ఆయన చిత్రపటానికి పెద్ది పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు పై కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్ అమ్మ రాజేష్ మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య బోడ సమ్మ నాయక్ నాయక్ మండల యూత్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గుర్రం రవి సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జూలై.31, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని బేరువాడ శివారు చెరువు ముందు తండాలో పత్తి,మిరప నారుమడి మరియు వివిధ పంట క్షేత్రాలను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న,పెనుగొండ వ్యవసాయ విస్తరణ అధికారి యన్.సాయిచరణ్ సందర్శించారు.రైతులకు ప్రస్తుత సీజన్లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల మీద,మిరప నారుమాడి యాజమాన్య పద్ధతుల మీద సలహాలు ఇవ్వడం జరిగింది.ప్రస్తుతము పత్తిలో రసం పీల్చే పురుగులైన పేనుబంక,పచ్చ దోమ ఉధృక్తి పెరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవలని వారు సూచించారు.అదే విధంగా పై పాటుగా నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు.అనంతరం వ్యవసాయ అధికారి వెంకన్న పిఎసిఎస్ కేసముద్రం సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది.

# పాలేరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..





- పాలేరులో విద్యాభివృద్ధికి 470 కోట్లు ఇచ్చాం.
- పేద పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం.
- కూసుమంచి జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన,
- పీఎస్ఆర్ ట్రస్ట్ నుంచి విద్యార్థినీలకు సైకిళ్ల పంపిణీ,
- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి..



**పాలేరు ఆర్సీ,31 జులై (తరంగాలు) :**
పాలేరు ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగుపెట్టిన తాను, వారి రుణం తీర్చుకునే క్రమంలో పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు%ొ% వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు. "గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదని, గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినీలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినీలకు కూడా సైకిళ్లు అందిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన మంచి పని ఏదైనా ఉందంటే అది ఒక్క కళ్యాణ లక్ష్మి పథకమే నని అన్నారు. అది పేదలకు ఆసరాగా ఉంది కాబట్టి భేషిజాలకు పోకుండా చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నామన్నారు. "ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు.

**విద్యతోనే ఉన్నతమైన స్థానం..**
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, కలెక్టర్లుగా, డాక్టర్లుగా, రాజకీయనాయకులుగా రాణించాలంటే ముందు విద్యాపరంగా రాణించాలన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై లక్షలరూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. అవి సద్వినయోగం కావాలన్నా, మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేరాలన్నా విద్యార్థిగా ఉన్నతమైన స్థానం పొందినప్పుడే అది సార్థకమవుతుందన్నారు. ఎంఈవో రాయల వీరస్వామి ముందుగా పాఠశాలకు ప్రహరీ లేదని, కంప్యూటర్ శిక్షకులు కూడా కొరత ఉందని తెలపగా మంత్రి తన సొంతంగా రూ.3లక్షలు అందజేస్తానని ప్రకటించారు. వాటితో కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అన్ని శాఖల, విభాగాల ప్రత్యేకాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువు పెంచాలి

**-పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**న్యూఢిల్లీ, జులై 31,తరంగాలు :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ సిటీ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పెంచాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ వరంగల్, కరీంనగర్ నగరాల్లో ఇంకా పూర్తి కాకపోయిన పనుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ నగరంలో కొన్ని పనులు పూర్తయ్యేలోపు స్మార్ట్ సిటీ మిషన్ గడువు ముగిసి పోయిందని దీంతో నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు అందడంలేదనన్నారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలని అన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు రాతపూర్వక సమాధానంలో వివరాలు వెల్లడించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ ఇప్పటికే మార్చి 31, 2025న ముగిసిందని, ఇకపై పొడిగింపు ఉండదని తెలిపారు. ఇంకా మిగిలిన పనులను ప్రతి నగరంలో ఉన్న ప్రత్యేక సంస్థలు ( ఎస్ పి వి ) ద్వారానే పూర్తి చేయాలని తెలిపారు.ప్రస్తుతానికి గ్రేటర్ వరంగల్లో రూ.1,800 కోట్లలో రూ.1,386 కోట్ల విలువైన 119 పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.415 కోట్లతో 40 పనులు జరుగుతున్నాయి. కరీంనగర్లో రూ.1,094 కోట్లలో రూ.979 కోట్ల విలువైన 49 పనులు పూర్తయ్యాయి. రూ.115 కోట్లతో 12 పనులు ఇంకా కొనసాగుతున్నాయి.
ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ..స్మార్ట్ సిటీ ద్వారా పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలియజేశారు. మిషన్ గడువు పూర్తి అయినప్పటికీ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరాల్లో మిగిలిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

# గ్రామాల అభివృద్ధేరాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-తాళ్ల పూసపల్లి గ్రామంలో సిసి రోడ్డు ,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం**
**-కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్..**

**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై 31, (తరంగాలు)**
గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూకే మురళి నాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ,అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటీ



కొమురయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్న,పెటెరి వెంకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, రవి ,నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర రక్ష ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**-ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరం**

**-రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలో అమలు కానీ కిశోర రక్ష మొట్టమొదటగా వరంగల్ జిల్లాలో ప్రారంభం**

**వరంగల్ ప్రతినిధి, జూలై 31,తరంగాలు:** దుగ్గొండి మండలం కేజీబీవీ హైస్కూల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోర్ రక్ష హెల్త్ క్యాంపును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి,ప్రతి విద్యార్థికి కిషోర్ ఆరోగ్య రక్ష కార్డులు అందజేసి వాటిలో ఆ విద్యార్థి ఆరోగ్యం వివరాల నమోదును దగ్గరుండి నమోదు చేయించారు.ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.కిషోర్ రక్ష ఆరోగ్య కార్డులను మొట్టమొదటగా దుగ్గొండి కేజీవీబీలో ప్రారంభించి విడతలవారీగా ప్రభుత్వ వసతి గృహాలు



మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విడతల వారీగా ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని,ఈ కిశోర రక్ష కార్డు వలన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా విద్యాలయాల్లో లభిస్తుంది అనే నమ్మకాన్ని పిల్లల తల్లిదండ్రులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు రేపటి భవిష్యత్తు పునాదులు... వారి ఆరోగ్య భవిష్యత్తు మీద రాష్ట్ర అభివృద్ధి ఆధారపడుతుందని కిషోర రక్ష ఆరోగ్య కార్డులు విన్నుతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.కిషోర్ రక్ష ఆరోగ్య కార్డును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు.

కస్తూర్బా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు.అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు , కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి , డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**జిల్లా పౌర సంబంధాల అధికారి,పి.రాజేంద్రప్రసాద్**






**మహబూబాబాద్,ప్రతినిధి, జులై.31, ( తరంగాలు)** గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు,ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కీ యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు....

**-గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయ లోపం..**

**-వర్షాకాలం ప్రజలను రోగాల నుండి కాపాడేది ఎవరు...?**

**-గ్రామాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్..**

**-గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**



**చెన్నారావుపేట జూలై 31 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ అనేక సమస్యలతో గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయం లేకపోవడం మే కారణం అని ఆయన అన్నారు.వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు, బీచిపౌడర్ చల్లించలేదని ఆయన అన్నారు, గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, గ్రామంలోని వీధి రోడ్లకు మొరం పోయించాలని అన్నారు, తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

## బీ ఆర్ ఎస్ నాయకుల పరామర్శ



**నర్సంపేట ఆగస్టు 01 తరంగాలు:** నర్సంపేట పట్టణానికి చెందిన ఆలకుంట మల్లయ్య ఇటీవల మరణించగా గురువారం పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ సభ్యులు రాయిడి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ శివరాత్రి స్వామి నాలుగవ వార్డు పార్టీ అధ్యక్షుడు సంపంగి సాలయ్య పట్టణ యువజన నాయకులు దొమ్మటి సంతోష్ రాపోలు రాములు రాపోలు రవి ఆలకుంట కొమురయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి బియ్యం నగదు వితరణ



**గణపురం, జులై 31తరంగాలు:** మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి శ్రీకాంత్ ఇటీవల ముందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా అసలు కుటుంబానికి గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు 50 కేజీల బియ్యం రూ.2 వేల నగదు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ రాం రెడ్డి, మారగాని శ్రీనివాస్ గౌడ్, బొచ్చు స్వామి, గుండెబోయిన క్రాంతి, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, కొండపర్తి శంకరమూర్తి, మాదం దినేష్, కొడాలి బాలరాజు, అమృత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణాక్షరాలతో లిఖించదగినది ఇందిరమ్మ పథకం

**-ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై31(తరంగాలు) ఖమ్మం :** భారతదేశ చరిత్రలోనే ఇందిరమ్మ ఇల్లు పథకం సువర్ణాక్షరాలతో లిఖించదగినదని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.ఖమ్మం నగరం లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ నీరజ మాట్లాడుతూ....తుమ్మల నాగేశ్వరరావు జిల్లా సమగ్ర అభివృద్ధి కాక రాష్ట్ర మొత్తం సాగునీటి తాగునీటి వనరుల కల్పనకు అవసరమైన అనేక పథకాలు మంజూరు చేయించారని,నిన్ననే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లా సాగునీటి పథకాలపై చర్చించారని తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఖమ్మం నగరంలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలు డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.నగరంలో అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అలాగే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సకాలంలో ప్రభుత్వం నుంచి అందజేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ అభివృద్ధి పథకాలు సకాలంలో అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వైస్ మేయర్ పాతిమ జోహార్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్ట కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ నాయకులు ఎస్,ముత్తార్ కన్నం ప్రసన్న కృష్ణ,రమేష్ గౌడ్ గజ్జి సూర్యనారాయణ బెడదమ్ సత్యనారాయణ లక్కీ ఉపేందర్ బొమ్మ ఉదయ్ అరవపల్లి శివ గుంజకొండలు,వల్లపు రమేష్,బొమ్మ నాగార్జున భరత్



వాసంశెట్టి చందాల రఘు పేరం అజయ్ మాలతి తాళ్లూరి రమాదేవి చల్లా శీను ధారావత్ శివకుమార్ పిల్లలు మరి సతీష్ లక్ష్మణ్,చుట్టు మంగా,సాదే శంకర సాయి, దివ్య,పిడుగు మల్లిఖార్జున్,పిడుగు ఉపేందర్,రాంప్రసాద్ sk.వీరభద్రమ్ పిట్ట రెడ్డి గజ్జి శ్రీను.సురేష్ నాగేశ్వరావు,నల్లపు శ్రీనివాసరావు బొమ్మగాని సైదులు జట్టబోయిన భద్రం బూరల మనోజ్ అరుణ్ సతీష్ పవన్ ఉపేందర్ రాంబాబు సంజయ్ అబ్బాస్ 36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు,తూములూరి నరసింహారావు మాడిశెట్టి మదనమోహన్ గల్లా కృష్ణవేణి, రాకేష్ బ్రూస్ లీ ,మామిడాల శీను,ఏనుగంటి శంకర్ దుగ్గి నరసింహారావు,ఎస్కే జాకీర్,రేగు లింగస్వామి, సురేషు,నాగరాజు పాషా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**సంగెం జులై 31 (తరంగాలు )**



తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో ఆర్థిక, ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన సదస్సు ఏర్పడడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజర్వ్ బ్యాంకు జనరల్ మేనేజర్ ముత్యాల జ్ఞాన సుప్రభాత్ హాజరై, మాట్లాడుతూ ఆర్థిక అక్షరతపైన అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్క ఖాతాను రెన్యువల్ చేసుకోవాలి ఇన్సూరెన్స్ ద్వారా అనేకమంది కుటుంబాలకు భరోసా ఉంటుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా బ్యాంకు ఖాతా పైన ఇన్సూరెన్స్ చేయడం జరిగింది, జున్న రమేష్ ఇటీవల మరణించడం జరిగింది, వారి నామిని భార్య జున్న సరిత కు 2 లక్షల చెక్కును టీజిబి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా అందజేయడం జరిగింది, రిజర్వ్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీమతి తాన్య సంగ్మా, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రాజు, డిఎంఎఫ్ఐసి శ్రీనివాస్, టిజిబి బ్యాంకు మెనేజర్ సుల్తాన్ వెంకయ్య, యుబిఐ బ్యాంకు మేనేజర్ చందు, ఎఫ్ఎల్ సి సి టి భాస్కరాచారి, ఎల్ డిఎం ఆఫీస్ రవి, సీసీ బొజ్జ సురేశ్, వివోఏలు మంజుల, ప్రవీణలత, మాజీ ఉపసర్పంచ్ రాధిక, టిజిబి,యుబి ఐ బ్యాంకు మిత్రలు, సిఎఫ్ఎల్ కౌన్సెలర్ శ్రీకాంత్ , మౌనిక ,రాజేష్ మహిళలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు,

# బాపనమ్మ దేవస్థానం ధర్మకర్తగా బీజేపీ నాయకురాలు కారు లక్ష్మి ప్రమాణ స్వీకారం





**రంపచోడవరం, జులై 31,తరంగాలు :**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం, సీతపల్లి గ్రామంలో గిరిజన గ్రామ దేవత శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దేవస్థానం, ధర్మకర్తగా రంపచోడవరం మండలం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కారు లక్ష్మి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీఏ భాగస్వామ్యంలో భాగంగా బిజెపి కి కేటాయించిన దేవాలయ ధర్మ కర్త సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన కారు లక్ష్మిని ఒక ప్రకటనలో అభినందించిన ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి, బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), బిజెపి సీనియర్ నాయకులు ఈక బుల్లి కొండల దొర, ఈ సందర్భంగా కారు లక్ష్మి మాట్లాడుతూ బిజెపి పార్టీ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవస్థానం అభివృద్ధికి పాటుపడతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా కార్యదర్శులు కుండ్ల కృష్ణారెడ్డి, గురు ప్రసాద్, లోత భారతి, సొళ్ల రాణి, కుంజం ముత్యాల రావు దొర, సొళ్ల తేజ, సవిర్ల అబ్బాయి రెడ్డి,సారపు వీర ప్రతాప్ దొర, మడకం ప్రసాద్, కుండ్ల సాయిరాం రెడ్డి,కురసం రాజబాబు, సీనియర్ నాయకులు నక్క పైడయ్య, గుడ్ల అంక శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి వెంకట రామిరెడ్డి, ధర్మ ప్రచారక్ గుప్తా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ప్రచారంలో భాగస్వామినవుతా

ఎర్రుపాలెం ఎస్.ఐ.రమేష్ కుమార్






**ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 31(తరంగాలు) ఖమ్మం :**
ఎర్రుపాలెం: ఎర్రుపాలెం ఎస్.ఐ. రమేష్ కుమార్ ని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని,ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు,డ్వాక్రా మహిళలకు,అంగన్వాడీ టీచర్ లకు,ఫీల్డ్ అసిస్టెంట్ లకు,హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని.ఎస్.ఐ.రమేష్ కుమార్ కి వివరించారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ను ఎస్ ఐ చూసి సభ్యులను అభినందించారు.మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని,మానవ హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరమని,మీ ప్రచారంలో తగు సమయంలో భాగస్వామిని అవుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్,రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వరావు (కె.వి.ఆర్ ),రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు,జిల్లా ఉపాధ్యక్షులు కోట అంజయ్య, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో అన్నదానం ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉన్న కరుణ వృద్ధాశ్రమంలో వృద్దులకు హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం మధ్యాహ్నం భోజనాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కరుణ వృద్ధాశ్రమ నిర్వాహకులు సిస్టర్.డైసీ,సిస్టర్.జ్యోస్నా,సిస్టర్.రేణి శబ్స్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీ నాయక్





-గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంది.
ఎమ్మెల్యే

**జులై.31, ( తరంగాలు) కేసముద్రం**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో గురువారం తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ...గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.గిరిజనమహిళలుఆనందంగాజరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ, గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు,గిరిజనుల తో కలిసి గోధుమ బట్టలు నెత్తిన పెట్టుకున్న ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతిత మనుచల్లగా చూడాలనికోరుకున్నారు. పూలను,ప్రకృతిని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,బండారు వెంకన్న,జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,కాంగ్రెస్ యువజన నాయకులు బాదావత్ పవన్ కళ్యాణ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బిలియా,రాము నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి.అయుబ్ ఖాన్,యాదగిరి,ముఖ్య నాయకులు పోలేపాక నాగరాజు,ముదిగిరి సాంబయ్య,తరాల వీరేశ్ యాదవ్,చిట్ల సంపత్,అజ్మీర రమేష్ నాయక్,మహిళలు యువకులు జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తండావాసులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

-అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు ఇబ్బంది కరం
-విలేకరుల సమావేశంలో బాధితుడు మహమ్మద్ మహబూబ్ అలీ

**ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 31(తరంగాలు):**
ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా లేదా ఉర్దూ మదర్సాలేదా కమ్యూనిటీహాల్ నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... పాత మసీదులో నమాజ్ లు చేసుకోవడానికి సరిపడా స్థలంలేక ఇండ్ల మధ్యలో మా ఇంటిని ఆనుకొని ఉండడం వల్ల అసౌకర్యంగా ఉన్నదని భావించి గొల్లగూడెం ముస్లిం




పెద్దలు,ముస్లిం ప్రజలు కలిసి అతిసమీపంలోనే కేవలం 150 అడుగుల దూరంలో నూతన మసీదు ఏర్పాటు చేసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో ప్రార్థనల కొరకు మరొక మసీదు కూడా ఉందని తెలిపారు.కానీ సరైన స్థలం లేకపోయినా, ఇండ్లమధ్య ఇబ్బంది ఉంటుందన్నా కూడా పాత మసీదులో అనుమతి లేకుండానే మసీదు నిర్మాణం చేస్తున్నారు.ఇట్టి విషయం మసీదు కమిటీ, ముస్లిం పెద్దలకు తెలిపామన్నారు.భారీ శబ్దాలు,కొత్త వ్యక్తులు జమాతులుగా పదుల సంఖ్యలో భక్తి ప్రసంగాలు చేస్తుంటారు.వాటి ద్వారా చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని అడిగినందుకు దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు, మా విన్నపాన్ని మన్నించడంలేదు, మాకు మనశ్శాంతి లేకుండా పోయిందని చివరికి, పోలీసులు,మున్సిపల్ కమిషనర్,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేవుని పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నారు.నిరుపేదలమైన మాకు ఈ ఇల్లు తప్ప వేరే ఇల్లు లేదు,ఇంటిని వదలి వెళ్లి వేరే చోట ఇల్లు కొనుక్కునే స్తోమతలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మసీదు నిర్మించుకోవాలంటే గొల్లగూడెం గ్రామం పక్కనే ఉన్న 72 ఎకరాల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో విశాలమైన ప్రదేశంలో కూడా మసీదును నిర్మించుకోవచ్చన్నారు.ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

-మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి




**నల్గొండ ఆర్బి,జులై 31,తరంగాలు:**
మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9శాతం అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.ద అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా



త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అదుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# బిజినెస్

## ట్రంప్ సుంకాలు.

### రెండో సెషన్‌లో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోసెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 24,800 పాయింట్ల కంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ 296 పాయింట్లకుపైగా పతనమైంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఆగస్టు ఒకటి నుంచి భారత్ నుంచి వచ్చే అన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు, సైనిక ఆయుధాలను కొనుగోలు చేయడంపై ట్రంప్ సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఉదయం మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఏ దశలోనూ సూచీలు మళ్లీ కోలుకోలేదు.ఉదయం 80,695.50 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,803.27 పాయింట్ల గరిష్టానికి చేరుకొని.. అత్యల్పంగా 80,695.15 పాయింట్లకు పడిపోయింది. చివరకు 296.28 పాయింట్లు నష్టపోయి.. 81,185.58 వద్ద ముగిసింది. నిఫ్టీ 86.70 పాయింట్లు తగ్గి.. 24,768.35 పాయింట్లు వద్ద కొనసాగుతున్నది. దాదాపు 1,490 షేర్లు లాభపడగా.. 2,365 షేర్లు పతనమయ్యాయి. హెచ్‌యూఎల్, జియో ఫైనాన్షియల్, ఎటర్నల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. అయితే, నష్టపోయిన వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, సన్ ఫార్మా ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతం తగ్గాయి. ఎఫ్ఎంసీజీ 1.4శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్ 1.4 శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, రియాల్టీ, టెలికాం 0.5-1.8 శాతం వరకు పతనమయ్యాయి.

## ఆకాశాన్నంటుతున్న ధరలు..

### రెండో త్రైమాసికంలో 3శాతం పెరిగిన బంగారం డిమాండ్..!

ఈ ఏడాది రెండో త్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతం పెరిగి 1,249 టన్నులకు చేరుకుంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నా డిమాండ్ పెరగడం విశేషం. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం.. వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో బంగారం డిమాండ్‌ను నిలుపుకోవడంతో పెట్టుబడుల ప్రవాహనం కొనసాగడంతో త్రైమాసికంలో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశ బంగారం డిమాండ్ 10 శాతం తగ్గి 134.9 టన్నులకు చేరుకుందని ప్రపంచ బంగారు మండలి గురువారం తెలిపింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది 149.7 టన్నులుగా ఉన్నది. విలువ పరంగా ఈ క్యాలెండర్ సంవత్సరం రెండవ త్రైమాసికంలో బంగారం డిమాండ్ 30 శాతం పెరిగి రూ.1,21,800 కోట్లకు చేరుకుంది. ఇది 2024 ఇదే కాలంలో రూ.93,850 కోట్లుగా నమోదైంది. మరో వైపు బంగారం ధరలు మొదటిసారిగా తులానికి గ్రాములకు రూ.లక్ష మార్క్‌ను అధిగమించింది.వాణిజ్య ఉద్రిక్తతలు, వివిధ దేశాల



మధ్య యుద్ధ భయాలు తదితర కారణాలతో ఈ ఏడాది ప్రారంభంలో మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొన్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ సీనియర్ మార్కెట్ విశ్లేషకుడు లూయిస్ స్ట్రీట్ పేర్కొన్నారు. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో బంగారం డాలర్ పరంగా 26శాతం లాభాలను నమోదు చేసింది. బంగారం డిమాండ్‌ను పెంచడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు కీలకంగా పని చేశాయి. రెండో త్రైమాసికంలో 170 టన్నుల మేర పెట్టుబడులు వచ్చాయి. 2024 రెండవ త్రైమాసికంలో స్వల్ప అమ్మకాలు నమోదయ్యాయి. గోల్డ్ ఈటీఎఫ్‌లు 2020 నుంచి తొలి అర్ధభాగంలోనే ఎక్కువగా పెట్టుబడులు చూశాయి. తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో పెట్టుబడుల ప్రవాహం కొనసాగగా.. వరల్డ్ గోల్డ్ ఈటీఎఫ్ డిమాండ్ 397 టన్నులకు చేరుకుంది. మొత్తం బార్ అండ్ కాయిన్ పెట్టుబడులు సంవత్సరానికి 11 శాతం పెరిగి 307 టన్నులకు చేరుకున్నాయని WGC నివేదిక పేర్కొంది. చైనా పెట్టుబడిదారులు 115 టన్నులతో అగ్రస్థానంలో ఉన్నది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 44 శాతం గణనీయమైన పెరుగుదల నమోదైంది. భారతీయ పెట్టుబడిదారులు కొనసాగించారు. మరో వైపు ఆభరణాల డిమాండ్ తగ్గుతూ వస్తున్నది. వినియోగ పరిమాణం 14 శాతం తగ్గి 2020 కొవిడ్ సమయంలో అత్యల్ప స్థాయికి చేరుకున్నది.

## టారిఫ్‌లు నేటి నుండే అమలు

### రాష్ట్రంలోని అక్వా రైతులపై ప్రభావం

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన అధిక సుంకాలు నేటి (శుక్రవారం) నుంచే అమలులోకి రానున్నాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నందుకు గానూ 25శాతం అధిక టారిఫ్‌లను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌ను అత్యంత సన్నిహిత దేశంగా పేర్కొంటూనే ఆయన అధిక టారిఫ్‌లు విధించడం గమనార్హం ట్రంప్ చర్యలతో ప్రధానంగా భారత ఎగుమతి రంగాలైన ఆటో పరికరాలు, స్టీల్, అల్యూమినియం, జెమ్స్ అండ్ జ్యువెలరీ, టెక్స్‌టైల్స్, సముద్రపు ఉత్పత్తులపై ప్రధానంగా ప్రభావం




పడనుంది. రాష్ట్రంలో రొయ్యల ఎగుమతి అధిక టారిఫ్‌లు తీవ్ర ప్రభావం చూపను న్నాయి. దేశం మొత్తంమీద జరుగుతున్న రొయ్యల ఎగుమతుల్లో 70శాతం రాష్ట్రం నుండే జరగు తోంది. ఈ రంగంపై దాదాపు 10 లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అంచనా. అధిక సుంకాల కారణంగా అమెరికాలో భారత రొయ్యల ధరలు భారీగా పెరుగుతాయి. ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుందని, ఎగుమతులు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే విధంగా వ్యవసాయం, ఐటి, తయారీ రంగాలపై అధిక టారిఫ్‌లు ప్రభావం చూపనున్నాయి. మామిడి, మసాలాలు, బియ్యం తదితర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో ఈ రంగంలోని రైతులు స్థానిక మార్కెట్లపై లేదా ఇతర దేశాల మార్కెట్లపై ఆధారపడవలసి వస్తుంది.

## రూ.25కోట్లు ఇవ్వడానికి రెడీగా కేకేఆర్.. ఆ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?

ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా




రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది. ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను రిలీజ్ చేస్తుందా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.

## క్వార్టర్స్‌కు తరుణ్

### సాత్విక్ జోడీ, లక్ష్యసేన్ ముందంజ

**మకావు**

చైనా వేదికగా జరుగుతున్న మకావు ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాదీ యువ షట్లర్ తరుణ్ మన్నేపల్లి సంచలన విజయంతో సత్తాచాటాడు. పురుషుల ప్రిక్వార్టర్స్ పోరులో ప్రపంచ 47వ ర్యాంకర్ తరుణ్.. 19-21, 21-14, 22-20తో తనకంటే మెరుగైన ర్యాంకు (15) కల్గిన టాప్‌సీడ్ లీ చెక్ యి (చైనా)ను చిత్తుచేశాడు. సుమారు గంటకు పైగా హోరాహోరీగా జరిగిన పోరులో తరుణ్.. తొలి గేమ్ ఓడినప్పటికీ తర్వాత పుంజుకుని వరుస గేమ్‌లలో ప్రత్యర్థిని చిత్తుచేశాడు. తరుణ్ కెరీర్‌లో సూపర్ 300 టోర్నీలో క్వార్టర్స్ చేరడం ఇది రెండోసారి. నిరుడు



అతడు జర్మన్ ఓపెన్‌లో క్వార్టర్స్ చేరాడు.క్వార్టర్స్‌లో అతడు.. ప్రపంచ 87వ ర్యాంకర్ హు జె అన్ (చైనా)ను ఢీకొననున్నాడు. మరో సింగిల్స్ మ్యాచ్‌లో భారత నెంబర్ వన్ షట్లర్ లక్ష్యసేన్.. 21-14, 14-21, 21-17తో చికో వర్డొయొ (ఇండోనేషియా)ను ఓడించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి.. 10-21, 22-20, 21-16తో కుమగై-నిషి (జపాన్)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. సింగిల్స్‌లో అయూశ్ శెట్టి పోరాటం ప్రిక్వార్టర్స్‌లోనే ముగిసింది. మహిళల సింగిల్స్‌లో రక్షిత రామ్‌రాజ్.. 21-14, 10-21, 11-21తో అంగ్‌బ్రముంగ్ఫన్ (బుసానన్) చేతిలో ఓడింది.

# స్పోర్ట్స్

## గిల్ అరుదైన ఘనత.. 743 రన్స్ చేసిన భారత సారథి

**కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లోనే దిగ్గజాల సరసన**

**బ్యాటింగ్‌లో తడబడ్డ భారత్**

**తొలి ఇన్నింగ్స్‌లో 204/6**

**ఆదుకున్న కరుణ్**

**రాణించిన ఇంగ్లిష్ పేసర్లు**

**ఓవల్**

ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2-2తో సమం చేయాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ తడబాటుకు గురైంది. టాస్ గెలిచి పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకున్న ఇంగ్లండ్ పేసర్లు కట్టడిచేయడంతో




టీమ్ఇండియా ప్రధాన బ్యాటర్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. పలుమార్లు వర్షం అంతరాయం కల్గించిన మ్యాచ్‌లో 64 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. తొలిరోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ (98 బంతుల్లో 52 నాటౌట్, 7 ఫోర్లు) అర్ధ శతకంతో రాణించగా సాయి సుదర్శన్ (108 బంతుల్లో 38, 6 ఫోర్లు) భారత్‌ను ఆదుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ (2/31) జోష్ టంగ్ (2/47) తలా రెండు వికెట్లు తీయగా వోక్స్ ఒక వికెట్ తీశాడు.

**గిల్ అరుదైన ఘనత**

కెప్టెన్‌గా తన తొలి టెస్టు సిరీస్‌లోనే గిల్ దిగ్గజాల సరసన నిలిచాడు. ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్న భారత సారథి (743).. ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 11 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత సారథిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు సునీల్ గవాస్కర్ (1978/79లో వెస్టిండీస్‌తో 732 రన్స్) పేరిట ఉండేది. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (2016/17లో ఇంగ్లండ్ పై 655) మూడో స్థానంలో ఉన్నాడు.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 64 ఓవర్లలో 204/6 (కరుణ్ 52బి, సాయి 38, అట్కిన్సన్ 2/31, టంగ్ 2/47)

# దొరికేసిందిరోయ్.. కుర్రాళ్లకు మరో నేషనల్ క్రష్..

## కింగ్‌డమ్ బ్యూటీ అదిరిపోయింది..



విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ కింగ్డమ్. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. జూలై 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా అడియన్స్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు కుర్రాళ్ల కొత్త నేషనల్ క్రష్. గతేడాది మాస్ మహారాజా రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. భారీ అంచనాలు మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. కానీ అందరి దృష్టిని ఆకర్షించింది ఈ అమ్మడు.తొలి చిత్రంలోనే గ్లామర్ షోతోపాటు అభినయంతో కట్టిపడేసింది ఈ వయ్యారి. కానీ ఫస్ట్ మూవీ డిజాస్టర్ కావడంతో ఆమెకు పెద్దగా హెల్ప్ కాలేదు. అయితే తెలుగులో నెమ్మదిగా ఆఫర్స్ మాత్రం అందుకుంది. ప్రస్తుతం చేతిలో నాలుగైదు సినిమాలతో బిజీగా ఉంది.మిస్టర్ బచ్చన్ తర్వాత ఈ అమ్మడు నటించిన కింగ్డమ్ సినిమా విడుదలైంది. జూలై 31న అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. అంతేకాదు..ఈ మూవీ ప్రమోషన్లలో గ్లామర్ లుక్స్ లో కట్టిపడేసింది భాగ్యశ్రీ. దీంతో ఈ అమ్మడు ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.కొత్త నేషనల్ క్రష్ అదిరిపోయిందంటూ భాగ్యశ్రీ ఫోటోస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం రామ్ పోతినేని సరసన నటిస్తుంది. అలాగే దుల్కర్ సల్మాన పక్కన కాంత అనే చిత్రంలో నటిస్తుంది.





# నేను బోల్డ్‌గా ఉండడం పట్ల మహిళలే విమర్శిస్తున్నారు..

## నా భర్త, పిల్లలు ఏనాడు నన్ను జడ్జ్ చేయరు

నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ సినిమాలు, షోస్‌తోనే కాకుండా వివాదాలతోను వార్తలలో నిలుస్తూ ఉంటుందనే విషయం తెలిసిందే. బుల్లితెరపై యాంకర్‌గా, వెండితెరపై నటిగా ఆమెకు విశేషమైన గుర్తింపు ఉంది. అంతేకాదు, గ్లామర్ పరంగా కూడా అనసూయకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియా వేదికగా ఆమెపై జరిగే చర్చలు రోజూ ఏదో ఒకదాంట్లో హాట్ టాపిక్ అవుతుంటాయి. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన రంగస్థలం చిత్రంలో అనసూయ చేసిన "రంగమ్మత్త" పాత్ర ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఈ పాత్ర కోసం తొలుత సీనియర్ నటి రాశికి అవకాశం ఇచ్చినప్పటికీ, ఆమె తిరస్కరించడంతో అనసూయకి ఆ ఛాన్స్ దక్కింది. ఈ పాత్ర ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా మారింది.అయితే అనసూయపై సోషల్ మీడియాలో, యూట్యూబ్ చానళ్లలో విమర్శలు వెల్లువెత్తుంటాయి. ముఖ్యంగా ఆమె డ్రెస్సింగ్ స్టైల్ గురించి విమర్శలు ఎక్కువయ్యాయి. దీని గురించి మాట్లాడిన అనేసూయ.. "కొంతమంది మహిళలే నన్ను టార్గెట్ చేస్తున్నారు. వాళ్లతో నాకు ఎలాంటి వ్యక్తిగత పరిచయం లేదు, అయినా నా వ్యక్తిత్వంపై విమర్శలు చేస్తున్నారు" అని తెలిపారు. నేను తల్లి, భార్య, అయినా నా స్టైల్‌కి తగినట్టు బట్టలు ధరిస్తాను. అందం, స్టైల్, కాన్ఫిడెన్స్ ఇవన్నీ నా వ్యక్తిత్వం లో భాగమే. తల్లిగా ఉండడం అంటే జీవితం లో మిగతావన్నీ వదిలేయాలన్న భావనను నేను ఒప్పుకోను అని ధైర్యంగా స్పందించారు.నా భర్త, నా పిల్లలు నన్ను పూర్తిగా అర్థం చేసుకుంటారు. నన్ను ప్రేమిస్తారు, సపోర్ట్ చేస్తారు. వారు ఎప్పుడూ నన్ను జడ్జ్ చేయలేదు. నేను ఎవరికీ నా విధానం మీద బలవంతం చేయను. నా లైఫ్ ఎలా కావాలో అలా బ్రతకడానికే నాకు హక్కు ఉంది. అదే హక్కు మిగిలిన అందరికీ కూడా ఉంది అని అనసూయ స్పష్టం చేశారు. సమాజం నుంచి వచ్చే విమర్శల మధ్య వ్యక్తిగత ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం. కాని అనసూయ మాత్రం అనేక ఛాలెంజెస్ స్వీకరిస్తూ ముందుకు సాగుతుంది.


# ఐరెన్ లెగ్ నేను కాదు అతనే..

## షాకింగ్ కామెంట్స్ చేసిన శ్రుతిహాసన్

అందాల భామ శ్రుతిహాసన్ ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతుంది. లోకనాయకుడు కమల్ హాసన్ కూతురైన శ్రుతిహాసన్ కెరీర్ బిగినింగ్ లో ఒకటి రెండు సినిమాల్లో పాటలు పాడింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తూ రాణిస్తుంది. అనగనగా ఓ ధీరుడు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. అయితే కెరీర్ బిగినింగ్ లో వరుసగా ఫ్లాప్స్ అందుకుంది. ఎప్పుడైతే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి ఓ సినిమా చేసిందో ఈ ముద్దుగుమ్మ జాతకమే మారిపోయింది. ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ హిట్ అయ్యాయి. మధ్యలో లవ్, డేటింగ్, రిలేషన్ షిప్ అంటూ కాస్త గ్యాప్ తీసుకున్నా రీ ఎంట్రీలో దుమ్ము దులుపుతోంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్ గా నిలిచాయి.శ్రుతిహాసన్ రీసెంట్ డేస్ లో పాన్ ఇండియా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. ఇటీవలే వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య సినిమాలతో పాటు ప్రభాస్ నటించిన పాన్ ఇండియా మూవీ సలార్ మూవీతో హిట్స్ అందుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. లోకేశ్ కనగరాజ్– రజనీ కాంత్ కాంబోలో వస్తోన్న కూలీ సినిమాలో శ్రుతి హాసన్ నటిస్తోంది. అలాగే విజయ్ సేతుపతి ట్రైన్ మూవీలోనూ హీరోయిన్ గా ఎంపికైంది. ఇక సలార్ పార్ట్ 2లోనూ ఆమె నటించాల్సి ఉంది. దీంతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు శ్రుతి చేతిలో ఉన్నాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రుతిహాసన్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. శ్రుతి కెరీర్ బిగినింగ్ లో వరుస ఫ్లాప్స్ అందుకుంది.. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. అయితే ఫ్లాప్స్ అందుకున్న సమయంలో శ్రుతిని ఐరన్ లెగ్ అని కొంతమంది ట్రోల్ చేశారు. దీని పై శ్రుతి మాట్లాడుతూ.. కెరీర్ స్టార్టింగ్ లో సిద్దార్థ్ తో వరుసగా సినిమాలు చేశా.. ఆ సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. దాంతో మీరు అర్థం చేసుకోవచ్చు ఐరెన్ లెగ్ ఎవరో అని చెప్పుకొచ్చింది. సినిమా కోసం అందరం కలిసి పని చేస్తాం.. ఎంతో కష్టపడి పని చేస్తాం.. కానీ అది మన చేతిలో ఉండదు అంటూ శ్రుతి హాసన్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.








# 'సైయారా' సంచలనం.. 13 రోజుల్లో 'ఛావా' రికార్డు బద్దలు!

బాలీవుడ్‌తో పాటు ప్రస్తుతం ఇండియా అంతటా వినిపిస్తున్న పేరు సైయారా . చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా సంచలనాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం రూ. 400 కోట్ల వసూళ్లను రాబట్టి విజయవంతంగా దూసుకెళుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును అందుకుంది. ఓవర్సీస్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న బాలీవుడ్ సినిమాగా రికార్డు నెలకొల్పిన 'ఛావా' సినిమా రికార్డును బీట్ చేసింది సైయారా. ఛావా సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.91 కోట్లు వసూళ్లను రాబట్టి.. ఈ ఏడాది టాప్‌లో ఉండగా.. కేవలం 13 రోజుల్లోనే ఈ రికార్డును అధిగమించి రూ.94 కోట్లతో దూసుకుపోతుంది సైయారా. ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు.

# 'ఊపిరి ఊయలగా'.. 'వార్2' నుంచి రొమాంటిక్ సాంగ్ రిలీజ్

అగ్ర కథానాయకులు హృతిక్ రోషన్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం వార్ 2 (ఔూ= 2). యష్‌రాజ్ బ్యానర్‌పై అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తుంది. స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస అప్‌డేట్స్ ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా 'ఊపిరి ఊయలగా' అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ని వదిలింది. హృతిక్, కియారాల మధ్య వచ్చే ఈ సాంగ్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. తెలుగు పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. శశ్వాంత్ సింగ్ పాడారు.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**